శ్రీకాంత్ మేడ మీద గదిలో డ్రస్సింగ్ టేబుల్ దగ్గర తల దువ్వుకుంటున్నాడు. క్రిందనుండి "బాబూ రెడీ అయ్యావా" అంటూ నీలవేణి పిలిచింది.

"వస్తున్నానమ్మా" అంటూ బూట్లు టకటకలాడించుకుంటూ వచ్చి తల్లి దగ్గర నిలబడ్డాడు.

నీలవేణి, వెంకట్రావుల ఏకైక పుత్రుడు శ్రీకాంత్. అందంతో పాటు ఆస్తి, చిలిపిదనం, వయసులోని వలపుతనాలు శ్రీకాంత్ లక్షణాలు.

"బాబూ త్వరగా తెములు. ఈ రోజు మీ నాన్న బిజినెస్ పనిమీద ఊరికి పోకుంటే ఆయనే వెళ్ళి వచ్చేవారు. కానీ తప్పదయ్యా నీవు పొలానికి వెళ్లి నర్సయ్యతో నాన్నగారు చెప్పిన అన్ని విషయాలు చెప్పి ఈ రెండు వేలు నర్సయ్యకిచ్చేయ్"

"అన్నట్లు రేపు కృష్ణారావుగారమ్మాయిని చూడ్డానికి రమ్మని వాళ్ళ మనిషిచేత చెప్పి పంపించారు. ఇదే ఆఖరి సంబంధం. నీ ఇష్టం. నీకు పిల్లల్ని తేవడం నావల్లకాదు చీకటి పడకుండా వచ్చేయ్" అంటూ లోపలికెళ్ళింది.

ఇప్పటివరకూ తనకు సరైన జోడి దొరకలేదు. తన ఊహాసుందరి ఎవరు? కథల్లోలాగా నిజజీవితాల్లో ఉంటే బావుణ్ను' మనస్సులో అనుకుంటూ స్కూటర్ కీచైన్ చూపుడువేలుతో తిప్పుతూ బయటకి నడిచాడు.

శ్రీకాంత్ పొలానికి వెళ్ళడం ఇది మొదటిసారికాదు. ఇంతకుముందు చాలాసార్లు వెళ్లాడు. అక్కడ ప్రకృతి అందాలు ఆస్వాదిస్తూ గడపడానికి.

శ్రీకాంత్ వాళ్ళ పొలం టౌన్ కు సరిగ్గా 30 కిలోమీటర్ల దూరంగా వుంటుంది. దారంతా పచ్చని పొలాలతో ప్రశాంతంగా నాగరికతకు కొద్దిగా దూరంగా ఎంతో నిండుగా వుంటుంది.

## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్ గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్ లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్ గా ఫైల్ చేసుకోవచ్చు.

## కె. అనూరాధ నల్లపిల్లి

దారిలో సరిగ్గా పన్నెండో కిలోమీటర్ దగ్గర నాయుడు చిన్నబంకు పెట్టుకున్నాడు. దానిలోనే సిగరెట్లు, టీ, పులి బొంగరాలు వేసి అమ్ముకుంటాడు. అంతకుమించి నాయుడు బంకులో టీ చాలా బాగుంటుంది. దారిలో లారీ వాళ్లు, తెలిసినవాళ్లు నాయుడు బంకులో టీ త్రాగి పోతుంటారు.


శ్రీకాంత్ కూడా నాయుడు బంక్ దగ్గర స్కూటరాపి సిగరెట్ పెట్టె ఒకటి తీసకుని స్ట్రాంగ్ టీ ఒకటి ఇమ్మన్నాడు.

"రా బాబూ లోపల కూర్చుందువుగాని" అన్నాడు చిన్న పొడుగు బల్ల చూపిస్తూ.

శ్రీకాంత్ వాళ్ల నాన్నతో వచ్చినప్పుడు తను ఒంటరిగా వచ్చినప్పుడు నాయుడు బంకులో టీ త్రాగి వెళ్ళడం రివాజు. నాయుడు వీళ్ళకి మాత్రం స్పెషల్ గా చేసిస్తాడు.

"పద్మా చక్కెర అయిపోయింది తీసుకురా" అన్నాడు నాయుడు లోపలికి తొంగి చూస్తూ.

"ఇదిగో" అంటూ చిన్న గిన్నెలో పద్మ చక్కెర పోసుకొచ్చి నాయుడికిచ్చి వెళ్ళింది. నాయుడు కన్నా పద్మ పదిహేను సంవత్సరాలు చిన్నది. ఏ దిక్కూ లేని పద్మని నాయుడు సంవత్సరం క్రితమే పెళ్ళి చేసుకుని తెచ్చి పెట్టుకున్నాడు.



పెద్దలకు మాత్రమే

"వస్తా నాయుడు' అంటూ బల్లమీద కప్పు పెట్టి నాయుడికి డబ్బు ఇచ్చి పొలంవైపు బయలుదేరాడు శ్రీకాంత్.

వాతావరణం చల్లగా వుంది. ఆగస్టు నెలకావడంవలన శ్రావణ మాసం మబ్బులు ఆకాశంలో ఆడుకుంటున్నాయి. పైర్ల మండి వచ్చే గాలి అదో మాదిరి అనుభూతి కలిగిస్తోంది. మట్టిరోడ్డు అవడంవలన స్కూటర్ గతుకుల్లో చిన్న జర్క్ ఇస్తూ పోతోంది. కొద్దిగా దుమ్ము పడడంవల్ల గాగుల్స్ ఎడం చేత్తో చొక్కాకు తుడిచి మళ్ళీ వెంటనే పెట్టుకున్నాడు.

పొలంలోకి వెళ్లేసరికి నర్సయ్య తనకోసమే ఎదురు చూస్తున్నాడు. నులకమంచం వేసాడు. నర్సయ్యతో మాట్లాడిన తరువాత తను వచ్చేది ముందుగా తెలుసుకొబట్టి క్యారియర్ తెప్పించి వుంచాడు. భోజనం అయిన తరువాత పొలంలోకి వెళ్లాడు.

శ్రీకాంత్ కొద్దిగా భావుకుడు ప్రకృతిని చూస్తూ ఊహాలోకాల్లో విహరిస్తూ సిగరెట్టు అంటించుకుని ఒక చెట్టు కింద కూర్చున్నాడు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

అలా ఎంతసేపు కూర్చున్నాడో తనకే తెలియదు. వర్షం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అప్పుడే చీకటి పడిపోయింది.

అక్కడినుండి నర్సయ్య గుడిసె దగ్గరకు వచ్చేసరికి అరగంట పట్టింది. నర్సయ్యతో చెప్పి స్కూటర్ తీసాడు. ఎంతసేపు స్టార్ట్ చేసినా స్టార్ట్ కాలేదు. తనకు తెలిసినంతవరకూ రిపేరు చేసాడు. అయినా మొండికేసింది. సరేలే నర్సయ్యా నేను నడిచి వెళతాను. రేపు మెకానిక్‌ని పంపిస్తాలే అంటూ బయలుదేరబోయాడు.


“అది కాదు బాబూ అసలే వర్షం వచ్చేట్టు వుంది., అంతదూరం” అన్నాడు నర్సయ్య.


“ఫర్వాలేదు దారిలో ఏదైనా లారీనో కారునో ఆపుతాలే” అంటూ రోడెక్కాడు.

జేబులో సిగరెట్లు కూడాలేవు. సన్న తుంపర మొదలైంది. చిరుగాలి గిలిగింతలు పెడుతోంది. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. వాన పెద్దదవుతోంది. నాయుడు బంకు చేరుకునేసరికి వెల్లువలా వర్షం పడుతోంది.

నాయుడు బంకులో ఎవరూలేరు. తడికె తోసి నాయుడూ పిల్చాడు. పద్మ బయటకు వచ్చింది. లేడు మధ్యాహ్నం టౌన్‌కెళ్లాడు. అరే చాలా తడిసిపోయారే కూర్చోండి. ఇంకో గంటలో వచ్చేస్తాడు” అంటూ లోపలికి పోయి లుంగీ ఒకటి తెచ్చింది. దాన్ని తీసుకుని షర్టు విప్పి ప్రక్కన తగిలించి లుంగీతో తల తుడుచుకుని దాన్నే కట్టుకున్నాడు.

పద్మ టీ చేసి ఇచ్చింది. వాన





**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**

అంతకంతకు ఉధృతం కాసాగింది. ఒక్క లారీ, బస్సు కూడా ఎందుకో ఈ రోజు ఆ దారిలో వెళ్ళడం లేదు.

వాచ్ చూసుకున్నాడు. తొమ్మిది గంటలవుతోంది. "బాబూ భోంచేస్తారా? నిముషంలో వేడిగా వండి పెడతాను" అంది.

"వద్దు వద్దు నాకు ఆకలిగా లేదు. వాన తగ్గితే వెళ్ళిపోతాను" అన్నాడు.

పద్మ లోపలికి వెళ్ళింది. గిన్నెలు చప్పుడవుతున్నాయి. పద్మ లోపల భోజనం చేస్తున్నట్టుంది. సిగరెట్టు తీసి అంటించుకున్నాడు.

పద్మ లోపల్నుండి ఒక నులక మంచం, దుప్పటి ఒకటి బల్ల దగ్గరకి తెచ్చి "పడుకోండి బాబు వాన తగ్గాక వెళ్ళిపోవచ్చు" అంది. అది మంచిదే అనుకుని బల్ల జరిపి మంచం వేసుకున్నాడు. పద్మ లోపలికెళ్ళింది.

దుప్పటితీసి తల కింద పెట్టుకుని పడుకున్నాడు. విపరీతంగా చలి పుట్టుకొస్తోంది. ఆకలి చేత నిద్ర కూడా రావడంలేదు. అప్పటికే ఒక సిగరెట్టు పెట్టంత ఖాళీ అయింది, వాచ్ చూసుకున్నాడు పదిన్నర. నాయుడింకా రాలేదేమిటి సెకండ్ షో సినిమాకి వెళ్ళాడేమో. అయినా ఈ రోజు ఈ వానేమిటి? కొత్తగా విసుక్కున్నాడు.

ఇంతలో వసారాకి కట్టిన గోతము పట్టు జారి కింద పడింది. ఒక్కసారి వాన వెల్లువలా మంచం తడిపేసింది. ఇప్పుడెలా? లోపల పద్మ ఒక్కతే వుంటుంది. వెళ్లాలా వద్దా అనుకుంటూ తడికె



# భద్రాచలం పాఠకులకు ఆంధ్రభూమి ఆహ్వానం

❋

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

నవంబర్ 24

ఆదివారం 4 గంటలకు

ఆంధ్రభూమి

'రైటర్స్ మీట్'

❋

ఆంధ్రభూమి ఎడిటర్,
మీ అభిమాన రచయిత్రులు,
రచయితలు పాల్గొంటారు.

*

భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగోర్తాము.

● ఇతర వివరాలకు
సునీతా నర్సింగ్ హోమ్
(భద్రాచలం) సంప్రదించండి.




### మహిమ

టెలిఫోన్‌లో ఓ పబ్లిషర్‌తో అన్నాడు— వర్ధమాన రచయిత భయంకారాచారి. "నా నవల చదివిన వాళ్ళకి నెత్తిమీద వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయిసార్! నిజ్జం."

"నాకు మాత్రం దురదపుడుతోందే..." అన్నాడు పబ్లిషర్.

"మీదిగాని బట్టతలా?"

"అవును"

"అదీ సంగతి, చూశారా నా నవల మహిమ."

—సయ్యద్ జహీర్ అహ్మద్ (కర్నూలు)

తోసుకుని లోపలికెళ్లాడు.

లాంతరు వెలుగులో పద్మ ఇవేమీ పట్టనట్టు ఆదమరచి నిద్రపోతోంది. తొడలవరకు చీర పైకి జరిగిపోయింది. శ్రీకాంత్‌లో చలి కోరిక జివ్వుమని నిద్రలేచింది.

తడికె దగ్గరకా వేసి పద్మ దగ్గరగా నిలబడ్డాడు. నల్లని పద్మ తొడలు నిగనిగమెరుస్తున్నాయి. రమ్మని సవాల్ చేస్తున్నాయి. నిర్మలంగా నిద్రపోతున్న పద్మ పెదవుల్ని ఒక్కసారిగా తన పెదవులతో మూసేసాడు. చిక్కని నల్లద్రాక్షరసాస్వాధనలో నిమగ్నమైపోయాడు. ఈ హఠాత్పరిణామానికి పద్మ కళ్లు తెరచి మాట మాట్లాడలేకపోయింది. శ్రీకాంత్ సన్నని మీసం పద్మ పైపెదవి మీద సుతారంగా గీరుతోంది.

శ్రీకాంత్ చేతులు ఎక్కడెక్కడో వెతుకుతున్నాయి. జాకెట్టు హుక్స్ లేవు. ముడివిప్పాడు. నల్లని రబ్బర్‌బంతుల్లా మధురంగా చన్నులు చేతికి చాలనంత నిండుగా, వెచ్చగా సెగలుగా వున్నాయి. మాడరన్ బ్రాలేసినా ఇంత బిగువు రాదేమో. ఓహ్ ఐయామ్ లక్కీ ఫెలో బాహుమూలల్లో గూడా నున్నగా నల్లరాయి శిల్పంగా ముగ్ద మనోహరంగా వుందని అనుకున్నాడు.

తొలి అనుభవంతో దారి తెలియడంలేదు. చీర, జాకెట్టు ఎప్పుడో విడిపోయాయి. కోడెత్రాచులా ఇంత ఆవేశం, ఎంత కోరిక, అంత వయస్సు వేగం వుంటుందా అనుకుంది యాభైఏళ్ళ ఓపికలేని నాయుడ్ని తల్చుకుని పద్మ.

బొద్దు:గావున్న తొడలు, బొడ్డు కింద భాగం వెల్వెటు గుడ్డ పరచినట్టుగా నున్నగా నలుపులో కూడా ఇంతందం ఉంటుందా! చీకటేవుంటే గదా పగలుకు అందం అనుకుంటూ ఆవేశంతో అల్లాడిపోతున్నాడు శ్రీకాంత్.

ఎక్కడో పిడుగుపడింది. గదిలో దీపం ఆరిపోయింది. ఒకరిలో ఒకరు ఐక్యమై పోయారు. పెదవులు మధువులు త్రాగుతున్నాయి. పద్మ శ్రీకాంత్ నడుంమీద వెయ్యేసింది. శ్రీకాంత్ ఒదిగిపోయాడు. రెండు శరీరాలు ఉధృతంగా ఊయలలూగాయి. అంత చలిలో చమటలు పట్టాయి. ఆనందలోకాల్లో విహరించి తుఫాన్ ఉధృతం చల్లబడింది.

ఇప్పుడు పిల్లగాలి వీస్తోంది. ఉదయాన్నే లేచి శ్రీకాంత్ ఇంటికి వెళ్లాడు.

పెళ్ళిచూపుల్లో పిల్ల నల్లగా వుందని నచ్చలేదన్నాడు!

— వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *